RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

గురువారం16 ఏప్రిల్ 2026 quicktodaynews.com



## ఘనంగా జాహ్నవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వీడ్కోలు కార్యక్రమం



**హైదరాబాద్, ఏప్రిల్15 (క్విక్ టుడే న్యూస్):** జాహ్నవి డిగ్రీ, పీజీ కళాశాలలో అస్త్ర 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాహ్నవి గ్రూప్స్ ఇన్స్టిట్యూషన్ ఛైర్మన్ ఏ. పరమేశ్వర్ . వైస్ చైర్మన్ ఏ. లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, రేపటి భవిష్యత్తుకి దిక్సూచిగా కావాలని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు వైస్ చైర్మన్ ఏ. లక్ష్మి చేతుల మీదుగా బహుమితులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత కరాటే శిక్షణ ఏర్పాటు

**జనగామ, ఏప్రిల్ 15(క్విక్ టుడే న్యూస్):** మైత్రేయ కూచిపూడి మరియు కరాటే కళాక్షేత్రాన్ని ప్రారంభించుకొని పది సంవత్సరాలు అవుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం మైత్రేయ కళాక్షేత్రము మరియు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆస్య ఫౌండేషన్ సంయుక్తంగా, బాలికలకు ఏప్రిల్ 20 నుండి మే 30 వరకు "ఉచిత కరాటే "మరియు "సెల్ఫ్ డిఫెన్స్" శిక్షణ శిబిరాన్ని స్థానిక అయ్యంగార్ బేకరీ గల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా శిక్షణ నిర్వాహకులు మాట్లాడుతూ అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్న బాలికలకు, చైన్ స్నాచింగ్ ,ఈఫ్ టీజింగ్, ర్యాగింగ్ ,హత్యాచారాలు, ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని, ప్రతి అమ్మాయి, బాలిక ఇంటి నుండి బయటకు వెళ్లిన అమ్మాయి ఆత్మస్థైర్యాంతో ఉండే విధంగా అమ్మాయిలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున ఈ శిక్షణ శిబిరంలో 8 సం నుండి18 సంవత్సరాల బాలికల అందరు కూడా నేర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.పోలీస్ అకాడమీ మరియు హైదరాబాద్ షీ టీమ్స్, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలలో అనుభవం ఉన్న మాస్టర్ పులిగిల్ల సుఖేష్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.